



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

సోమవారం 23 సెప్టెంబర్ 2024



# మేఘ శ్రీ హాస్పటల్‌పై చర్యలకు అధికారుల నిర్లక్ష్యం !




- ఇటీవలే బోగస్ బిల్లులతో ...సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ఉదాంతం
- ఉచిత క్యాంపుల పేరుతో అమాయక ప్రజలకు గాలం
- వైద్య రంగంతో సంబంధం లేని వారే నిర్వహకులు
- తనిఖీలు మరిచిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు
- మేఘ శ్రీ హాస్పిటల్ పై ఇప్పటికైనా ఆరోగ్యశాఖ అధికారులు దృష్టి సారించాలి

**బోనకల్,సెప్టెంబర్ 22, ప్రజాజ్యోతి:**

సీఎంఆర్ఎఫ్ పేరిట పేదలకు వైద్య కోసం అందాల్సిన చెక్కులను ట్రీట్మెంట్ చేయకుండానే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఓ హాస్పటల్ నిర్వాహకుడు,ప్రముఖ దినపత్రిక విలేఖరిగా పని చేస్తూ కొంతమంది ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై ప్రభుత్వ సొమ్మును లక్షల్లో కాజేసినట్లు బయటపడ్డ విషయం తెలిసిందే.వివరాల్లోకి వెళ్తే బోనకల్ మండల కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా నడుస్తున్న మేఘ శ్రీ హాస్పిటల్ ఇటీవలే అందాల్సిన చెక్కులను ట్రీట్మెంట్ చేయకుండానే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాజేసినట్లు సిఐడి అధికారులు తమ దర్యాప్తులో వెల్లడించడం జరిగింది.ఆగస్టు 25వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాజేసిన ప్రైవేట్ హాస్పిటల్స్ యొక్క లిస్టును కూడా సిఐడి విడుదల చేయడం కూడా జరిగింది,అందులో మండల కేంద్రంలో ఖమ్మం సెంటర్లో నడపబడుచున్న మేఘశ్రీ హాస్పిటల్ పై కూడా కేసు నమోదు చేసినట్లు సిఐడి అధికారులు తెలపడం జరిగింది.సిఐడి అధికారులు కేసు నమోదు చేసి సుమారు నెలరోజులు గడుస్తున్న జిల్లా వైద్యాధికారులు మేఘశ్రీ హాస్పిటల్ పై చర్యలు తీసుకోకపోవడంపై మండల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా ఉచిత క్యాంపుల పేరుతో అమాయక ప్రజలకు గాలం వేస్తూ ఉచిత టెస్టు పేరుతో మళ్లీ హాస్పిటల్ కి రావాలంటు పిలిపిస్తూ వారి వద్ద నుంచి వేలకు వేలు ఫీజులు దండుకుంటున్నట్లు వైద్యం కోసం వచ్చేవారు వాపోతున్నారు.

**హాస్పిటల్ లైసెన్స్ రద్దు చేయాలి:మండల ప్రజలు**

మాలాంటి పేద ప్రజలకు ఆసరాగా - మిగతా3లో

# యూనివర్సల్ విద్యార్థినిని అభినందించిన చిన్న జీయర్ స్వామి..

తల్లాడ, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్): సెప్టెంబర్ మొదటి వారంలో ఖమ్మంలో జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీల్లో మొదటి బహుమతి సాధించి శభాష్ అనిపించుకున్నాడు స్థానిక యూనివర్సల్ విద్యాలయం లో 7వ తరగతి చదువుతున్న రక్షిత అనే విద్యార్థిని. చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన రక్షిత అనే విద్యార్థినికి శనివారం రాత్రి హైదరాబాద్ లోనే చిన్న జేయర్ స్వామి ఆశ్రమంలో బహుమతి ప్రధానం చేశారు. రామానుజ చిన్న జీయర్ స్వామి అనుబంధ ప్రజ్ఞా వికాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీల్లో తల్లాడ యూనివర్సల్ విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్న రక్షిత మొదటి స్థానం సాధించారు. ఆ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా తుఫాన్ రావడంతో బహుమతి ప్రధానాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన పాఠశాల విద్యార్థులలో చిత్రలేఖనంలో ఉన్న ప్రావీణ్యతను వెలుగు తీయడం కోసం జరిగిన రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీల్లో రక్షిత చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రోత్సాహక సన్మానం తీసుకోవడం గమనియం. హైదరాబాదులో చిన్న జీయర్ స్వామి ఆశ్రమం ముచ్చింతాల్ లో రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీల్లో చిన్న జియర్ స్వామి చేతులు మీదుగా బహుమతులు సాధించటం గర్వనీయమని రక్షిత తల్లిదండ్రులు అంటున్నారు. ఈ సందర్భంగా రక్షితకు ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతిని చిన్న జీయర్ స్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర బాధ్యుడు యాదగిరి శేఖర్ రావు, ట్రస్మా రాష్ట్ర స్థాయి బాధ్యులు పాల్గొన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించిన రక్షితను పాఠశాల కరస్పాండెం ట్, ప్రిన్సిపాల్ టీ కె ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యాకూబ్, మోహన్, రవి, పీఈటి నాగేశ్వరరావు, రమేష్, అరుణ మనిషా, నాగమణి, భద్రకాళి, రోహిణి, బి జాన్ బి, లావణ్య, మణి, శ్రావణి, ఝాన్సీ, సిరి, రమ్య, మరియు వివిధ ఉపాధ్యాయులు అభినందించారు.



# మెజీషియన్ మస్తాన్ కు జాతీయ అవార్డు




**ఢిల్లీ మ్యాజిక్ ఫెస్టివల్ జాదూ ఉత్సవ్ -2024**

ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి: డిల్లీ లో నిర్వహించిన డిల్లీ మ్యాజిక్ ఫెస్టివల్ జాదూ ఉత్సవ్ కార్యక్రమం లో ఖమ్మం నగరానికి చెందిన మెజీషియన్ మస్తాన్ కు దక్కింది. ఈ అవార్డ్ జాతీయ స్థాయి లో ఉన్న మేజీషియన్ లు గుర్తించి వారి ప్రతిభకు వారి సేవకు అభినందిస్తూ వారికి ఉత్తమ మెజీషియన్ అవార్డ్స్ అందించడం జరిగింది. ఖమ్మం నగరం లో ఎన్నో సంవత్సరాలు గా ఎన్నో రకాల ఇంద్రజాల ప్రదర్శన లో ప్రజలను అలరించిన ఖమ్మం జిల్లాకు చెందిన షేక్ బాజీ మస్తాన్ కు ఈ అవార్డు రావడం గర్వించదగ్గ విషయం. అంతే కాకుండా మస్తాన్ పాములను పట్టడం లో కూడా మంచి ప్రావీణ్యం ఉన్నవాడు. వరద సమయం లో ముంపు ప్రాంతాల్లో ఉంటున్న వారి నివాసాల్లో చేరిన పాములని పట్టి వారికీ సహాయం చేసారు. ఈ అవార్డ్ ను ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఇంటర్ నేషనల్ మ్యాజిక్ స్టార్ట్ జాదుగర్ స్మార్ట్ శంకర్, ఐఎంబి ఢిల్లీ మ్యాజిక్ ఫెస్టివల్ హోల్డర్ అండ్ ఢిల్లీ మెజీషియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గిన్నిస్ బుక్ అఫ్ రికార్డు గ్రహిత అశోక్ ఖర్బందా చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ అవార్డు పొందడం నాకు ఎంతో సంతోషం కలిగించిందన్నారు. ఈ అవార్డు కు తనను ఎన్నుకున్న కమిటీ వారికీ ధన్యవాదాలు తెలిపారు రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో రకాల కొత్త విన్యాసాలతో ప్రజలను అలరిస్తూ సేవ కార్యక్రమాలు కొనసాగిస్థానని మస్తాన్ తెలిపారు.

# చిన్నారులను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా....



సత్తుపల్లి సెప్టెంబర్22 ప్రజా జ్యోతి. : సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన ఓ పత్రిక విలేఖరి అయిన యనమల విజయ్ సంపూర్ణ కుమార్తె కార్తిక, కుమారుడు హేమచంద్, ఓనీల, పంచల వేడుక ఆదివారం నిర్వహించనారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, రఫీ, కమల్ పాషా,యూనిస్,చిరంజీవి, నీరుడు రాజేష్, సాలి వాసుదేవరావు, పోతురాజు సతీష్ కుమార్, రవి, రంగా తదితరులు పాల్గొన్నారు.

# అల్జీమర్స్ జ్ఞాపకశక్తిని...నాశనం చేసే వ్యాధి

**ఈ వ్యాధికి వయస్సుతో సంబంధం లేదు.**

**ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు, మ్యాక్స్ కేర్ మానసిక వైద్య నిపుణులు కంభంపాటి నారాయణరావు.**





ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి): అల్జీమర్స్ అనే వ్యాధి ఎక్కువగా జ్ఞాపకశక్తిని నాశనం చేస్తుందని ఇది ఎక్కువగా వయసు పైబడిన వారిలో వస్తుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు అన్నారు. అల్జీమర్స్ దినోత్సవం సందర్భంగా ఆయన," ప్రజా జ్యోతి" ప్రతినిధితో మాట్లాడుతూ ముఖ్యంగా వృద్ధా ప్యంలో వచ్చే వ్యాధి కార ణంగా దైవందిత జీవి తంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనవల్సి వస్తుంది. మనిషి మెదడు లోని కణాలు దెబ్బ తినడం కారణంగా అల్జిమర్స్ వస్తుందని డాక్టర్ కంభంపాటి నారాయణరావు వివరించారు. అల్జీమర్స్ మెదడులో కణాలు చనిపోవడం వల్ల వచ్చేనాడి సంబంధిత వ్యాధి దీనివల్ల జ్ఞాపకశక్తి అనాలోచన సామర్థం దెబ్బతింటాయి. దాదాపు 65 సంవత్సరాలపై పడిన వ్యక్తులకు మాత్రమే సంక్రమించే వ్యాధి, కానీ ఈ మధ్యకాలంలో మద్య వయసులో వున్న వారిలో కూడా అల్జీమర్స్ కనిపిస్తుంది. అయితే ఇటువంటి మధ్య వయస్సులో కల్పించే అల్జీమర్స్ లక్షణాలను కొంతమంది తేలికగా తీసుకుంటున్నారు. వయస్సు పైబడిన దశలో జ్ఞాపకశక్తి కొంత మందగించడం సహజమే, కానీ అల్జైమర్స్ లక్షణాలు రోజువారీ జీవితాన్ని గందరగోల పరచగల మతిమరుపు వంటివి కావు, దిక్కు తోచని స్థితిలో చిక్కుకోవడం వంటివి వృద్ధాప్యం వల్లనే వచ్చేవి కావు, తాళం చెవులు ఎక్కడో పెట్టి మర్చిపోవడం సాధార ణ మతిమరుపు లక్షణమే కానీ వాహనం నడిపే విధానాన్ని మర్చిపో వడం, సంవత్సరాలుగా తిరుగుతున్న వీధిలో దారి తప్పిపోవడం. ఇది మైండ్ (చిత్తం)కి సంబంధించిన వ్యాధి ఇందులో మతి మరుపు ముఖ్యమైన లక్షణం మతిమరుపు అంటే చాలా మంది పొరపాటు పడతారు, ఈ వ్యాధితో బాధ పడేవారు మొదటిలో పాత విషయాలు బాగానే గుర్తుపెట్టు కుంటారు కానీ రీసెంట్ మెమరీ అంటే ఉదయం ఏమి తిన్నారు అంటే ఇడ్లి తిని దోస అని ఆలా ఒకదానికి బదులు ఒకటి చెప్తారు. కొన్ని రోజులకు తిని తినలేదని అన్నం పెట్టమని గొడవ చెయ్యటం కొంతమంది తిన కుండానే తిన్నాను ఎన్ని సార్లు తినాలి అనటం, బాత్రూం అనుకుని గదిలోనే టాయిలెట్ కి వెళ్ళటం, మా ఊరు వెళ్తా అని సర్దుకుని బయలుదేరటం బయటకు వెళ్ళిపోవటం లాంటివి చేస్తారు పాత విషయాలు గుర్తు ఉండటంతో కావాలనే చేస్తున్నారు అని కుటుంబ సభ్యులు అపోహ పడుతూ ఉంటారు వీరిలో కొన్ని సార్లు డిప్రెషన్ మరి కొన్ని సార్లు సైకోసిస్ లక్షణాలు కనబడతాయి సాధారణంగా 70సంవత్సరాల పై బడిన ఏదైనా వ్యసనం స్మోకింగ్ ఆల్కహాల్ లాంటివి ఉన్న వారిలో కొంచం తక్కువ వయస్సులోనే రావచ్చు. స్త్రీలలో కొంచం లేట్ వయస్సులో వస్తుంది. కానీ వంశపారంపరంగా వచ్చేది కొంతమందికే, మొత్తం వ్యాధిగ్రస్తుల్లో కేవలం 5శాతం మందికే వచ్చినట్లు ఆధ్యాయాణాలు వెల్లడించాయి. ఒక వ్యక్తి తల్లిదండ్రులు ఎవరికైనా ఈ వ్యాధి వచ్చి ఉంటే ఆ వ్యక్తి ఆ వ్యక్తికి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటాయి. పోశక ఆహారం తో కూడిన సప్లిమెంటరీ ఆహారం తీసుకుంటూ ఉండటం ద్వారా ఈ వ్యాధి రాకుండా చూసుకోవచ్చు అని ప్రచారం మాత్రమే, కానీ ఈ సప్లిమెంటరీ తీసుకోవడం వల్ల వ్యాధి నిరోధించినట్టు నిరూపన కాలేదు.. యుక్త వయసులో ఉన్నవారు మద్యపానం, ధూమపానం వంటి చెడు అలవాటులకు దూరంగా ఉండటం, ఏదైనా కొత్త విషయాలు నేర్చుకోవడం ద్వారా అంటే కొత్త బాషా ఏదైనా మ్యూజిక్ లాంటివి నేర్చుకోవడం ద్వారా, పదిమందితో కొత్త సంబంధాలు పెంచుకోవడం ద్వారా ఈ వ్యాధిని త్వరగా రాకుండా చెయ్యవచ్చు. నివారణ అంటూ ఏమీ లేదు కాకపోతే ముందు జాగ్రత్తల వల్ల దాన్ని త్వరగా రాకుండా నియంత్రణ చేసుకోవచ్చు. జనరల్ గా మానసిక వ్యాధి నిపుణులు వైద్యం చేస్తారు. విటమిన్ బి1, బి6, బి12, ఫోలిక్ యాసిడ్, విటమన్ -డి, లోపాలను సరిదిద్దడం. ఆల్కహాల్ త్రాగేవారికి థయామిన్ అనే విటమిన్ (బి1) ఇవ్వడం. డొనపెజిల్, మిమాంటిన్ అనే ఔషదాల ద్వారా మెదడులో ఎసిటైల్ కొలిన్ అనే రసాయాన్ని పెంచి నాడీ తంత్రులలో సమాచార వ్యవస్థను పెంపొందించడంద్వారా మతిమరుపు సమస్యకు చికిత్సచేయవచ్చు. మానసిక సమస్యలు ఉన్న వారికి (ఆంటి డిప్రెస ంట్స్), (ఆంటి సైకొటిక్స్) ఇవ్వడంద్వారా జబ్బును నియంత్రించవచ్చు అన్నారు.

# కార్పొరేటర్ దొడ్డ నగేష్ అక్రమ కేసు కొట్టివేత పై హర్షం.



ఖమ్మం, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి : 2021లో బిఆర్ఎస్ ప్రభుత్వం కక్ష పూర్తిగా మాపై అక్రమ కేసులు బనా యించిందని మేము ఎలక్షన్లో ప్రచారంలో పాల్గొంటే డబ్బులు పంచుతున్నారని త ప్పుడు ఆరోపణ మోపి అక్రమంగా కేసు పెట్టారని అన్నారు . మూడు నాలుగు సం వత్సరాలు తర్వాత కోర్టులో మకు అను కూలంగా వచ్చిందని ఆ ధర్మం ఓడిపోయి ధర్మమే గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా 27వ డివి జన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్ మాట్లాడుతూ నా పై , నా మిత్రులు మామి డాల రవి , దొడ్డ నాగరాజు , షేక్ షఫీ ల పై గత ప్రభుత్వం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో CR.no.109/2021 u/s 171 e,188 r/w 34 IPC సెక్షన్ కింద కేసులు పెట్టి అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసిందని అయినా సరే నా డివిజన్ ప్రజల కొరకు ఎదుర్కొంటున్నానని భవిష్య త్తులో ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎంత ఇబ్బంది పెట్టిన 27వ డివిజన్ ప్రజల కొరకు పరితపిస్తానని 27వ డివిజన్ అభివృద్ధి కొరకు ప్రజల్లో మమేకమై వారిలో ఒక్కడిగా ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపం చుకుంటూ నా ప్రాణాలు ఉన్నంతవరకు ఏ కష్టం వచ్చినా ముందుంటా నని అన్నారు .

# కొత్తూరి ప్రభాకర్ ను పరామర్శించిన మట్టా.



సత్తుపల్లి సెప్టెంబర్22 ప్రజా జ్యోతి. :పట్టణ ప్రముఖుడు కొత్తూరు ప్రభాకర్ రావు ఇటీవల తన చేతికి ఆపరేషన్ చేయించుకోగా, విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆదివారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆపరేషన్ జరిగిన తీరు తెలుసుకొని రెస్ట్ తీసుకోవాల్సిందిగా కోరినారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, రఫీ, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,యూనిస్,రాకేష్,గాదె చెన్నారావు తదితరులున్నారు.

# పి డి ఎస్ యు పోరాటాల చరిత్ర అజరామం











## పూర్వం విద్యార్థుల సమ్మేళనంలో వక్తలు

ఖమ్మం, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి: ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు తన 50 ఏళ్ల పోరాటాల చరిత్ర అజరామమని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు ఆదివారం నాడు ఎస్సార్ అని బిజీ యన్ ఆర్ కళాశాలలో జరిగిన పీ డీ ఎస్ యు పూర్వం విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్ష మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా విప్లవ ధ్రువతార... ఇండియన్ చేగువేరా కామ్రేడ్ జార్జిరెడ్డి నేత్రుత్వంలో.. పోరాటల పురిటిగడ్డ ఉస్మానియా యూనివర్సిటి వేదికగా ఆవిర్భవించి.. ఎందరో ప్రగతి కాముకులకు ఊపిరిలూది.. నియంతృత్వ, భూర్జువా, భూస్వామ్య పాలనపై జంగ్ సైరన్ మోగించి.. ఈ దేశంలో కొట్లాది మంది ప్రగతి కాముల పోరుబాటకు.. నగ్జల్బరీ సాయుధ రైతాంగ ఉద్యమానికి రుధిర తిలకం దిద్దిన మహోన్నత చరిత్ర కలిగిన విద్యార్థి సంఘం పి డి ఎస్ యు. అని వారన్నారు. మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల దిశానిర్దేశంలో... పీడిత ప్రజల బానిస విముక్తి కోసం... శాస్త్రీయ యుద్ధ పంథాను పరిచయం చేసి... వేలాది మంది రక్త తర్పణంతో.. అరుణారుణ ఉషోదయపు బాటలు పరిచి.. నాడు.. నేడు పాలకుల వెన్నులో వణుకు పుట్టిస్తున్న 'ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ' ప్రాణం పోసుకుని 50 వసంతాలు గడిచిన నేపథ్యంలో.. దేశంలో విద్యార్థి ఉద్యమాలపై సమీక్ష చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రగతిశీల ఉద్యమాలు లేకనే మత ఉన్మాదులు పెచ్చీర్లుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో భిన్నత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై బుద్ధి జీవులపై ప్రధానంగా ఉందని వారు గుర్తు చేశారు. దేశ సమగ్రతకు భంగం కలిగే విధంగా కొన్ని శక్తులు పరిపాలన కొనసాగిస్తున్నాయని మధ్యతరగతి జీవులు వీటి పట్ల స్పందన లేదని వారన్నారు. అన్ని వర్గాలను చైతన్యం చేసే బాధ్యత ఇవాళ విప్లవ విద్యార్థి ఉద్యమాలపై ఉందని వారన్నారు ఈ క్రమంలో దేశంలో ఉన్న భిన్నత్వాన్ని కాపరాసిన బాధ్యత పౌర ప్రజాస్వామిక శక్తులపై ఉందని వారు గుర్తు చేశారు 50 వసంతాల పి డి ఎస్ యు స్వర్ణోత్సవ వేడుకకు సెప్టెంబర్ 30న హైదరాబాదుకు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముందు పి డి ఎస్ యు జెండాని పూర్వం విద్యార్థి వడ్డెల్లి కృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి రాయల రవికుమార్ అధ్యక్షుడు జరిగిన ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, పురుషోత్తం, మనోహర్, రాజు, రమేష్, తిరుమలరావు, ఎం పుల్లయ్య, రామచంద్రరావు, వై నాగే శ్వరరావు, పి నాగేశ్వరరావు, విజయ్, నాగిరెడ్డి, రామారావు, నరేందర్, గుర్రం అచ్చయ్య నరేందర్, ఆవుల అశోక్ శివయ్య, పుల్లయ్య, అర్జున్ రావు, రామయ్య, వెంకటేశ్వర్లు, నాగవర్ధన్ ప్రదీప్, భరత్, శిరోమణి, ఝాన్సీ లక్ష్మి, కల్పన వెంకటేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


# రైతులమేలైన ఎంపిక ఆకాష్ బిజీ పత్తి విత్తనాలు.

## జోనల్ మేనేజర్ పిఎస్. కోటేశ్వరరావు.




కారేపల్లి, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని ఈట్యాతండా గ్రామంలో ఆదివారం భూక్య బిచ్చు అనే రైతు చేను లో జననీ సీడ్స్ వారి ఆప్కాష్ బిజీ ప్రతి విత్తనాన్ని రైతు క్షేత్ర ప్రదర్శన జరిగింది. ఈ యొక్క ప్రదర్శనకు కంపెనీ జోనల్ మేనేజర్ పిఎస్ కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి 350 నుంచి 400 మంది రైతుల కుపైగా పాల్గొన్నారు. ఆకాష్ ప్రత్తి విత్తనాన్ని సందర్శించారు.ఆకాష్ వేపుగా పెరిగి కాయ లావుగా ఉండి చెట్టుకు 70 నుంచి 80 కాయలు ఉన్నాయి. కంపెనీ జోనల్ మేనేజర్ పిఎస్ కోటేశ్వరరావు రైతులకు ఆకాష్ ప్రత్తి విత్తనంపై అవగాహన కల్పించారు. బెట్ట పరిస్థితి లోనూ . పచ్చదోమ తెల్ల దోమ నుంచి తట్టుకుంటుంది ఆయన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్స్ వంశీకృష్ణ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ ,వంశీకృష్ణ సాయిరాం ట్రేడర్స్ చీమలపాడు రాజేష్ ,కంపెనీ ఏరియా మేనేజర్ ఉగ్గం కోటేశ్వరరావు ఎం. వెంకన్న బిక్షపతి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గవాగులో పడి వ్యక్తి మృతి.



కారేపల్లి, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని రొట్టెమాకిరేవు గ్రామానికి చెందిన తోలెమ్ ముత్యాలు తండ్రి నరసయ్య,( 75) బుగ్గ వాగు సమీపంలో పశువులను మేపుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి బుగ్గ వాగులో పడి చనిపోయినాడు. తన కుమారుడు తోలం నరసింహారావు ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ రాజేం దర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.

# యూనివర్సల్ విద్యార్థినిని అభినందించిన చిన్న జీయర్ స్వామి..

తల్లాడ, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్): సెప్టెంబర్ మొదటి వారంలో ఖమ్మంలో జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీల్లో మొదటి బహుమతి సాధించి శభాష్ అనిపించుకున్నాడు స్థానిక యూనివర్సల్ విద్యాలయం లో 7వ తరగతి చదువుతున్న రక్షిత అనే విద్యార్థిని. చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన రక్షిత అనే విద్యార్థినికి శనివారం రాత్రి హైదరాబాద్ లోనే చిన్న జేయర్ స్వామి ఆశ్రమంలో బహుమతి ప్రధానం చేశారు. రామానుజ చిన్న జీయర్ స్వామి అనుబంధ ప్రజ్ఞా వికాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీల్లో తల్లాడ యూనివర్సల్ విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్న రక్షిత మొదటి స్థానం సాధించారు. ఆ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా తుఫాన్ రావడంతో బహుమతి ప్రధానాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన పాఠశాల విద్యార్థులలో చిత్రలేఖనంలో ఉన్న ప్రావీణ్యతను వెలుగు తీయడం కోసం జరిగిన రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీల్లో రక్షిత చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రోత్సాహక సన్మానం తీసుకోవడం గమనియం. హైదరాబాదులో చిన్న జీయర్ స్వామి ఆశ్రమం ముచ్చింతాల్ లో రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీల్లో చిన్న జియర్ స్వామి చేతులు మీదుగా బహుమతులు సాధించటం గర్వనీయమని రక్షిత తల్లిదండ్రులు అంటున్నారు. ఈ



సందర్భంగా రక్షితకు ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతిని చిన్న జీయర్ స్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర బాధ్యుడు యాదగిరి శేఖర్ రావు, ట్రస్మా రాష్ట్ర స్థాయి బాధ్యులు పాల్గొన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించిన రక్షితను పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ టీ కె ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యాకూబ్, మోహన్, రవి, పీఈటి నాగేశ్వరరావు, రమేష్, అరుణ మనిషా, నాగమణి, భద్రకాళి, రోహిణి, బి జాన్ బి, లావణ్య, మణి, శ్రావణి, ఝూన్సీ, సిరి, రమ్య, మరియు వివిధ ఉపాధ్యాయులు అభినందించారు.

# రామకృష్ణ విద్యాలయం పూర్వ విద్యార్థుల సహాయం





ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:మున్నేరు వరద బాధితుల సహాయార్థం శ్రీ రామకృష్ణ విద్యాలయం 1990 పదో తరగతి బ్యాచ్ వారి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు శ్రీ సాధు రమేష్ రెడ్డి గారువరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీని నగరంలోని వెంకటేశ్వర నగర్,బొక్కల గడ్డ, కరుణగిరి, ధంసలాపురం కాలనీ వరద బాధితులకు స్థానిక శ్రీ రామకృష్ణ విద్యాలయం 1990 బ్యాచ్ విద్యార్థులు కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో బియ్యం నిత్యవసర వస్తువులను ఉచితంగా దాదాపు 250 మందికి అందజేశారు. స్థానిక వెంకటగిరి ఫ్లైఓవర్ సమీపంలోని గోదాం వద్ద ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని బాధితులకు వాటిని అందించారు కాంగ్రెస్ ప్రభుత్వం బాధివతులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జిల్లా మంత్రులు తుమ్మల పర్యవేక్షణలో జిల్లా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రవీందర్, ప్రభాకర్, రాంబాబు, శ్రీనివాస్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## సహాయంలో నేను సైతం అన్న తుమ్మల మనవడు



ఖమ్మం, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు క్యాంప్ కార్యాలయంలో మంత్రి తుమ్మల మనవడు, తుమ్మల యుగంధర్ తనయుడు చిరంజీవి ప్రయాగ్ ఇటీవల వరదల కారణంగా సర్వం కోల్పోయిన బాధితులకు, విద్యార్థు ల కు తండ్రి యుగంధర్ తో కలిసి నిత్యావసర వస్తువులు, నోటు పుస్తకాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. అంతే కాకుండా ఖమ్మం పట్టణంలో వరదల కారణంగా నష్టపోయిన ప్రతి విద్యార్థికి నోటు పుస్తకాలు పంపిణీ చేయ డం కోసం ఆయా దివిజన్లకు చెందిన మున్సిపల్ సిబ్బందికి నోటు పుస్త కాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అశ్రీప్, అల్లే సాయి కిరణ్, యలనాటి కోటేశ్వర రావు, నల్లమోతు లక్ష్మణ్, పత్తి శ్రీనివాస్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకలి తీర్చిన “ఆకలి అందరిదీ” గ్రూప్



చింతకాని, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి: నాగులవంచ రైల్వే కాలనీ గ్రామంలో ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో కోపూరి నాగార్జున మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు నేడు “ఆకలి అందరిదీ గ్రూప్” ద్వారా గ్రూప్ సభ్యుల సహకారం అందించారు. సుమారు 3 నెలలకు సరిపోయే నిత్యావసర వస్తువులను, సరుకులను గ్రూప్ సభ్యులు వారికి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలస్యం బసవయ్య, పడిశాల ఎలమంద, కొండ గోపి, ఆలేటి గోపయ్య, హస్తం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ సీపీఎం నూతన గ్రామ కార్యదర్శిగా ఉప్పర శ్రీను



బోనకల్,సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి: సిపిఎం గ్రామ మహాసభలు ఆదివారం కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణం నందు తెల్లాకుల శ్రీనివాస్ ఇంటి వద్ద జరిగింది.మహాసభ ప్రారంభ సూచికంగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు బిల్లా విశ్వనాథం ఎగరవేశారు.అమరులైన పార్టీ నాయకులకు సభ సంతాపం తెలియజేసి నివాళులర్పించారు.భూక్య జాలు అధ్యక్షతన జరిగిన మహాసభలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను మొదటి వంద రోజులలో అమలు చేయలేక పోయారని, అర్హులందరికీ రేషన్ కార్డ్స్ ఇవ్వకుండా రుణమాఫీకి కార్డు ప్రామాణికం పెట్టడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రం ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతుందని ఇది దేశనికి ప్రమాదమని హితవు పలికారు.కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాస్ గత మూడు సంవత్సరాల కార్యక్రమాలను చదివి వినిపించారు.అనంతరం మహాసభలో బోనకల్ గ్రామ సిపిఎం పార్టీ నూతన కార్యదర్శిగా ఉప్పర శ్రీనుని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నరు.ఈ సభలో మండలకమిటీ సభ్యులు గుగులోతు పంతు,బంధంశ్రీనివాస్, కందికొండ శ్రీనివాస్, పిల్లలమర్రి అప్పారావు, కిలారుసురేష్, కూచిపూడిమురళి పాల్గొన్నారు.

## ప్రమాద బారిన పడిన పేద కుటుంబానికి బీపీ నాయక్ ఆర్థిక చేయూత



బోనకల్,సెప్టెంబర్ 22, ప్రజాజ్యోతి:స్థానిక మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో ఇటీవల ప్రమాదానికి గురైన బాదావత్ సైదులు కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ పరామర్శించారు.ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ ప్రమాదంలో సైదులు కంటికి గాయాలవ్వడం, కొంతమేరకు చూపు మందగించడం దురదృష్టకరమని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని, వారి కుటుంబానికి ఐదువేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు.సైదులు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తన కంటి చికిత్సకు తప్పకుండా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు,మాజీ సర్పంచ్ సైదా నాయక్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్యా భద్రు నాయక్, నాయకులు సురేష్, సూర్య, సుమన్, గోపి, తరుణ్, గోపి, ఉపేందర్ తదితర నాయకులు కార్యకర్తలు, యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుంది





## తుమ్మల యుగంధర్

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:డాక్టర్ తుమ్మల యుగంధర్ ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా శ్రీ చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫ్లడ్ రిలీఫ్ ఫండ్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ అకస్మాత్తుగా వచ్చిన వరదలతో నష్టపోయిన చివరి బాధితుని వరకు ప్రభుత్వ సహాయ సహకారాలతో ఆదుకుంటా మని హామీ ఇచ్చారు, రాబోయే రెండెండ్లలో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేసి ఖమ్మం పట్టణాన్ని వరద రహిత పట్టణంగా తీర్చిది ద్దుతామని, వరదల్లో సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకునేందుకు శ్రీ చైతన్య విద్యా సంస్థలు తన వంతు కృషి చేయడం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలకు భవిష్యత్తులో ఏటువంటి సహకారం కావాలన్న తోడుగా వుంటామని అన్నారు. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో వరదల్లో నష్టపోయిన విద్యా సంస్థల అధ్యాపకులకు, బోధనేతర సిబ్బందికి నిత్యావసర వస్తువులతో పాటు నగదు చెక్కులను అందించారు అంతే కాకుండా వరదల కారణంగా నోటు పుస్తకాలు,టెస్ట్ బుక్స్ కోల్పోయిన విద్యార్థులకు పుస్తకాలు అందించారు.ఆ తరువాత



స్థానిక 41 వ డివిజన్లో తుమ్మల యుగంధర్ యువసేన ఆధ్వర్యంలో,అల్ సాధ్ సారథ్యంలో వరద బాధిత విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్ర్యమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అశ్రీప్, యలనాటి కోటేశ్వరరావు, అల్లే సాయి కిరణ్,నల్లమోతు లక్ష్మణ్, నరుకుల్ల రాధాకృష్ణ, పాలకుర్తి నాగేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బీరవల్లి బ్రదర్స్



కల్లూరు సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన తాళ్ల భూషణం భార్య తిరుపతమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యముతో మరణించారు. విషయం తెలుసుకున్న యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన పారిశ్రామికవేత బీరవల్లి శ్రీనివాసరావు,కల్లూరు మండల మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు ఆదివారం భూషణం ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.దశ దిన కర్మ కార్యక్రమానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీరవల్లి బ్రదర్స్ మాట్లాడుతూ గతంలో చాలా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయటం జరిగిందని, ఇంకా గ్రామంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు మాకు చేతనైన సహాయం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాళ్ల టివిల్,బీరవల్లి కృష్ణ,వాడపల్లి లాలు,తాళ్ల చిన్న రామకోటి,బీరవల్లి మోహన్ రావు, బీరవల్లి నరసింహారావు,బీరవల్లి బాబు,తాళ్ల నారాయణ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచనలో స్టేట్ ఫస్ట్ శ్రీ ఆదర్శ



చింతకాని, సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి : వ్యాసరచన పోటీల్లో రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి సాధించి శభాష్ అనిపించుకున్న నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ విద్యార్థి నవనీత్. త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి అనుబంధ ప్రజ్ఞా వికాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ లో పదో తరగతి చదువుతున్న జక్కుల నవనీత్ రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సాధించాడు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన పాఠశాల విద్యార్థులలో సృజనాత్మకతను వెలుగు తీయడం కోసం వ్యాసరచన పోటీలు శనివారం నిర్వహించినారు. రాష్ట్రస్థాయిలో హైదరాబాదులో శనివారం చిన్న జీయర్ స్వామి ఆశ్రమం ముచ్చింతల్ లో జరిగిన పోటీల్లో 380 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో నవనీత్ రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించడం గర్వకారణం. ఈ సందర్భంగా శనివారం రాత్రి ముచ్చింతల్ చిన్న జీయర్ ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదగా నవనీత్ ఈ అవార్డును అందుకున్నాడు . ఈ సందర్భంగా నవనీత్ కు ప్రశంసా పత్రంతో పాటు 13 వేల నగదు బహుమతిని చిన్న జీయర్ స్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర బాధ్యుడు యాదగిరి శేఖర్ రావు, పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ ట్రస్మా రాష్ట్ర స్థాయి బాధ్యులు పాల్గొన్నారు.

## జ్ఞాపకార్థంగా వాటర్ ట్యాంకర్ బహుకరణ



కల్లూరు సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి): మండలపరిధిలో పేరువంచ గ్రామ పంచాయితీలో గుండపనేని వీరయ్య అనసూర్య ల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఉపేందర్ వాటర్ యాంకర్ ను గ్రామానికి బహుకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కన్నతల్లిని పుట్టిన గ్రామాన్ని మరచి పోకుండా తన వంతు సహాయంగా గ్రామ పంచాయతీ పరిసర ప్రాంత ప్రజలకు మంచి నీటి సౌకర్యార్థం ఉపయోగపడాలనే ఉద్దేశంతో గుండపనేని ఉపేందర్-అరుణలు కుటుంబ సభ్యులు కలసి ఆలోచించి నిర్ణయం తీసుకున్నామన్నారు.తన తల్లితండ్రులు గుండపనేని వీరయ్య అనసూర్య జ్ఞాపకార్థంగా రెండు లక్షల 20 వేల రూపాయలతో ఉచిత మంచినీటి ట్యాంకర్ చేపించి వివిధ శుభకార్యలకు వినియోగించుకోవడానికి అందుబాటులోకీ తీసుకరావడం జరిగిందన్నారు.మంచినీటి ట్యాంకర్ ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీసర మోహన్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది.గ్రామ ప్రజలు మంచినీటి ట్యాంకర్ ను ఏర్పాటు చేసిన కుటుంబ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కొర్లగూడెం సొసైటీ డైరెక్టర్ జోనబోయినా గోపాల్ రావు,ప్రభాకర్,భద్రం తదితరులు పాల్గొన్నారు.


## వరద బాధితులకు అన్నారుగూడెంలో 14 క్వింటాళ్ల బియ్యం వితరణ..




తల్లాడ, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్): ఖమ్మంలో వరద బాధితులకు తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామానికి చెందిన పలువురు దాతలు ముందుకొచ్చి 14 క్వింటాళ్ల బియ్యాన్ని వితరణగా అందించారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదేశాల మేరకు వీటిని సేకరించారు. అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ వార్డు నెంబర్ సూదా నరసింహారావు ఆధ్వర్యంలో బియ్యాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆటోలో బియ్యాన్ని ఖమ్మంకు తరలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యల్లంకి వెంకటేశ్వరరావు, మారెళ్ళ కోటేశ్వరావు, డీలర్ సూదా నాగేశ్వరరావు, తోట నరసయ్య, గ్రామస్తులు ఉన్నారు.

# మొక్కలు నాటడం ద్వారా పరిహారాలు అనేకం

## ప్రతి ఇంట ఓ చెట్టు ఉండేలా చూసుకోవాలి



ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి,:ఈ భూమి మీద చెట్లు మొక్కలు ఉన్నందున వచ్చే ప్రయోజనాలు గురించి ప్రత్యేకంగా వివరించవలసిన అవసరం లేదని ప్రముఖ ఆరా వైద్య నిపుణులు దేవబత్తిని సత్యనారాయణ వివరించారు. ఆదివారం "ప్రజా జ్యోతి" ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడానికి పెంచడానికి అందరూ ఇష్టపడతారు. పద్మ పురాణంలో ఎటువంటి మొక్కలు నాటడం వలన జాతకరీత్యా ఎటువంటి ఫలితాలను పొందుతారు అనేది చాలా స్పష్టంగా వివరించడం జరిగిందన్నారు. ఎవరైనా ధనపరం గా చిక్కులు సమస్యలతో ఉన్నవారు మీ గృహ ఆవరణలో దానిమ్మ మొక్క నాటండి. మొక్క చిగురించి దాని సైజు పెరిగే కొలది మీ జీవితంలో ఆర్థిక అభివృద్ధి మీరే గమనిస్తారు. మంచి జీవిత భాగస్వామి మీ జీవితం లోకి రావాలంటే కుటుంబ జీవితం సంతోషంగా ఉండాలి అంటే దానిమ్మ మొక్క మంచి ప్రయోజనాలు ఇస్తుందని ఆయన వివరించారు. మంచి బుద్ధిమంతులైన లక్షణాలు గల సంతానం కావాలి అనుకున్న వారు నేరేడు మొక్క నాటండి. వ్యాపారం అభివృద్ధి చెందాలి అనుకున్న వారు మీరు ఎటువంటి వ్యాపారం చేస్తున్న వారైనా సరే మోదుగ మొక్క నాటండి. మొక్క చిగురించి పెద్దగా అవుతూ ఉంటే మీ వ్యాపారం కూడా చాలా వేగంగా అభివృద్ధి చెందుతుంది ఆదాయం పెరుగుతుందని తెలిపారు.గృహంలో ఆడపిల్లలకు ఏదైనా సమస్యలు ఉంటే ఇంటి ఆవరణలో వేపచెట్టు నాటండి క్రమంగా ఇంట్లో ఉండే ఆడపిల్లల సమస్యలు తొలగిపోతాయన్నారు. భార్యాభర్తల మధ్య తరచుగా చిన్న చిన్న సమస్యలు వస్తూ అన్యోన్యత లోపిస్తూ ఉంటే ద్రాక్ష పాదును గృహ ఆవరణలో పెంచండి. దీనివలన దంపతుల అన్యోన్యత పెరుగుతుంది. మీ వ్యాపార సంస్థలో గాని గృహంలో కానీ పనివారు ఇబ్బంది పెడుతున్నా, తరచుగా సెలవులు పెట్టడం వలన పనులు ఆలస్యం అవుతూ ఉంటే ఊరికి దూరంగా చింత చెట్టును నాటండి. ఈ చెట్టు పెరిగే కొలది పని వారి నుండి వచ్చే సమస్యలు తొలగిపోతాయి. జీవిత భాగస్వామి మీకు ఎల్లప్పుడూ అనుకూలంగా ఉండాలి అంటే కొబ్బరి మొక్కనాటి దానిని పోషించండి. దీని వలన భార్యాభర్తల మధ్య అన్యోన్యత ఏర్పడి ఒకరు ఒకరు అర్థం చేసుకుని ఒక మాట మీద నిలబడతారు. స్త్రీలకు అష్టైశ్వర్యాలు భోగభాగ్యాలు లభించాలంటే సంపెంగ మొక్క నాటి దానిని పోషించండి దీనివలన లక్ష్మీ కటాక్షం మానసికంగా సంతోషంగా ఏర్పడతాయి. మొండి బాకీలు ఉండి త్వరగా వసూలు కాకపోతే చందనం మొక్క నాటి దానిని పోషించండి మొండి బాకీలు త్వరగా వచ్చే అవకాశం ఉంటుంది. జాతక రీత్యా ఏర్పడే ప్రతి సమస్యకు ఒక పరిహారం ఉంటుంది. ప్రతి సమస్యకు వేలకు వేలు డబ్బు ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు. చిన్న చిన్న పరిహారాలు కూడా అత్యంత పెద్ద పెద్ద ప్రయోజనాన్ని ఇస్తాయి జాతకంలో దోషాలను తొలగిస్తాయి. కొన్ని దోషాలు ఆహార నియమాలు పాటించడం వలన(మెడికల్ ఆస్ట్రాలజీ) తొలగిపోతాయి. మరికొన్ని దోషాలు క్రమశిక్షణ నియమాలు పాటించడం వలన తొలగిపోతాయి. అత్యంత బలమైన అవయోగాలు లేదా పూర్వజన్మ శాపాలు వంటి బలీయమైన దోషాలు ఉన్నపుడు మాత్రమే ధనాన్ని ఖర్చు పెట్టే పరిహారాలు అవసరం అవుతాయన్నారు.

# స్థల వివాదం రాజకీయ ఎత్తుగడ

## ముస్లిం మైనార్టీ సంఘం తరపున ఖండన

చింతకాని, సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:ఒక వ్యక్తి పేరు పెట్టుకుని ధర్నాలు చేయడం సరికాదని మీకేమైనా అధికారుల నుంచి అతను స్వాధీనం అతని ఆక్రమణ చేసుకున్నాడని మీకు ఏమైనా ఆధారాలు అంటే చట్టబద్ధంగా పోరాడు అని ముస్లిం మైనారిటీ సంఘం డిమాండ్ చేసింది. ఆదివారం వారు "ప్రజా జ్యోతి" ప్రతినిధితో మాట్లాడుతూ ఇది కావాలని రాజకీయ లబ్ది కోసం ఒక వ్యక్తి నడుపుతున్న రాజకీయ ఎత్తు గడలు అంతేగాని షేక్ భాషా సాహెబ్ ఎటువంటి ఆక్రమణకు పాల్పడలేదని, మా అందరి ఇష్టానుసారంగా ముస్లిం గ్రామ పెద్దల సమక్షంలో ఇట్టి నిర్మాణం జరిగిందన్నారు. మీరు చేస్తున్న వాట్సాప్ చెడు ప్రచారానికి గౌరవ చింతకాని ఎస్ఐ స్పందించి మా భాషా సాహెబ్ కు తగు న్యాయం చేయగలరని కోరుతున్నామన్నారు. అదే విధంగా ఒక గ్రూపులో వివాదాలు రేపే విధంగా మతఘర్షణలు రేపే విధంగా ఒక పేరుని పెట్టి వాట్సాప్ గ్రూపులో ఫార్వర్డ్ చేసే అధికారం వీళ్ళకి ఎవరు ఇచ్చారని నాగుల వంచ ముస్లిం మైనార్టీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు షేక్ భాషా సాహెబ్, ఎండి ముస్తాఫా లు ప్రశ్నించారు.

## మేఘ శ్రీ హాస్పటల్ పై చర్యలకు అధికారుల నిర్లక్ష్యం !



-మొదటిపేజీ తరువాయి

ఉండాల్సిన పథకాన్ని ప్రైవేటు హాస్పిటల్ యాజమాన్యాలు కాసులకుకక్కుర్తి పడి జేబులు నింపుకోవడంపై పలువురు మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇలాంటి హాస్పిటల్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా హాస్పిటల్స్ లైసెన్స్ రద్దు చేసి తమలాంటి ఎందరో పేద వారికి న్యాయం చేయాలి.

**హాస్పిటల్స్ నిర్వహణకు మార్గదర్శకాలు ఇలా….**

ప్రైవేటు ఆస్పత్రుల ఏర్పాటుకు ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించింది. వైద్యశాఖ నిబంధనల ప్రకారం ప్రైవేటు ఆస్పత్రి ఏర్పా టుకు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఇందుకుగాను 5 నుంచి 20 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు రూ.750,అదే 50పడకలపై అయితే రూ.7500, ఇంకా వంద పడకల వరకైతే రూ 10 వేలు 101 నుంచి 200 పడకల ఆస్పత్రికి రూ.15000, 200పడక లకు రూ.35000 డీడీ తీసి కట్టాల్సి ఉంటుంది. నిపుణులైన వైద్యులుండాలి. అన్ని రకాల పరీక్షలకు సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉండాలి.ఎంబీబీఎస్ డాక్టర్ల పేరుతో రిజిస్టర్ చేయాలి. కానీ మేఘ శ్రీ హాస్పిటల్ ఇవేమీ పాటించకుండా దర్జాగా మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరంటూ హాస్పటల్ యదేచ్ఛగా నడుపుతున్నట్లు తెలుస్తుంది.

# అలరించిన ఎస్.కె.అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ గాన మాధురి







ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి : గాంధీచౌక్ వర్తక సంఘ భవనం లో ఎస్.కె.అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో సినీ మధుర గీతాలు గాన మాధురి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ , సుధా డైరెక్టర్ ముక్తర్ షేక్ పాల్గొని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు , ప్రముఖ సీనియర్ గాయకుడు ఎస్.కె. అంజాద్ పాషా మరియు సీనియర్ గాయకులు ఎస్.కె.అంజాద్ పాషా , కె.జనార్దన్ రావు , యం.డి. జాఫర్ , ఎస్. ప్రకాష్ , ఆకుల గణపతిరాజు మరియు గాయనీమణులు సీనియర్ గాయకురాలు 32 గం?ల రికార్డ్ గ్రహీత శ్రీమతి మాలతీ నాయుడు , శ్రీమతి క్రిష్ణ శబరి , శ్రీమతి స్వప్న తదితరులు పాల్గొని మధుర గీతాలను ఆలపించారు . దీనిలో భాగంగా ఖమ్మం ఘంటసాల సింగర్ దేవిప్రియ ను సన్మానించారు . ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతులుగా రవీందర్ , మొగిలి , రాంబాబు లు వ్యవహరించారు . కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు . దీనికి ప్రత్యేక సౌండ్ సిస్టంను తిరుమల సౌండ్ సిస్టం వారు అందించారు .